వేస్టా మహాదీపల
గ్రుబ్బిక్రీ లకు కలుగు
శాంతులను మలబద్ధ
కము పోగొట్టి వాత
పైత్యములను వారించు ప్రత్యేకత కలదు.
అన్ని మందుల షాపులలో దొరకును.
"వేస్టా" (Registered Trade Name)
శాస్త్రీయ అవుషధముల వ్యాటలాగు ఉచితము.
ఏజంటు:
సీతారామా జనరల్ స్టోర్సు (ఏజన్సీస్
విజయవాడ-1. సికింద్రాబాద్-3

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 100

Dep... Information and Public Relations, Hyd. A.P.

అందమునకు. నాణ్యతకు.
సింగార్ నగల నే! వాడండి!
కేటలాగు ఉచితం.
సింగార్ గోల్డు కవరింగ్ వర్క్స్ (రిజిస్టరు)
H.O. మచిలీపట్నం (A.P.)

విజయవాడ, మంగళవారం 9—7—1968 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు 12 పైసలు

సమ్మె చేస్తున్న ఫైర్మన్ లకు రైల్వే అధికారుల తుది హెచ్చరిక

మంగళవారం అర్ధరాత్రిలోగా పనిలో చేరకపోయినట్టయితే ఉద్యోగాలకుస్వస్తి

సమ్మె ఫలితంగా రైళ్ల నడకలో మరింతగా అధ్వాన్న పరిస్థితి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూలై 3:

48 గంటలలోగా పనిలో చేరకపోతే (జూలై 10 అర్ధరాత్రి) పనిలోకి రాకుండావున్న ఫైర్మనులు తమ ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కోవలసివస్తుందని ఇప్పుడు నోటీసులు జారీచేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. ఎస్. స్వామినాథన్ నేడు ఎత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

విజయవాడ—సికింద్రాబాద్ డివిజనులో ఉన్న 16 వందల మంది ఫైర్మన్‌లలో దాదాపు 11 వందల మంది దాకా పని లోకి నేడు రాలేదని, నిన్నటి కంటే పరిస్థితి నేడు అర్థాన్నన్నైనా సాయంత్రానికి పరిస్థితి యింక కొంతమెరుగు అవుతుందని పనిచేసే వారిని అటకాయించినందుకు 14 మందిని పోలీసులు నిర్బంధంలో స్వాధీనంలోకి తీసుకున్నారని శ్రీస్వామినాథన్ చెప్పారు.

మొత్తం దక్షిణ మధ్య రైల్వేలో మూడు వేలమందిదాకా ఫైర్మన్‌లు ఉన్నారని ఇప్పుడు పని మానివేసినవారి సంఘాన్ని ప్రభుత్వం గుర్తించకపోతే గోడలమీద కాగితాలు అంటించినవేకను తప్ప సమ్మెను గురించి ముందుగా తమకు తెలియదని వృత్తులనుబట్టిగాక ప్రాంతీయంగా సంఘాలు ఉండాలని గుర్తింపబడిన కార్మిక సంఘాలు యీ సమ్మెను గర్హిస్తున్నవని అన్నారు. జీతాలు పెంచాలని, పని గంటలు తగ్గించాలని, విశ్రాంతికూడా పెంచాలని,వారు కోరుతున్నారని అయితే యిది అఖిలభారతానికి సంబంధించిన సమస్యఅని ఇది యిందుకుకోసం నియమించబడిన బోర్డువారి పరిశీలనలో ఉన్నదని శ్రీ స్వామినాథన్ అన్నారు.

అందువల్ల ప్రయాణీకులకు కలిగినటువంటి అసౌకర్యానికి తాము ఎంతగానో చింతిస్తున్నామని ఆపోర ధ్యాల సరఫరా కూడా కేరళకు అడ్డుపడిపోయిందని,యింకా వాణిజ్య వస్తువుల ఎగుమతి కూడా ఆగిపోయిందని రోజుకు సగటున 20 నుంచి 25 లక్షల వరకు రైల్వేకు నష్టం వస్తుందని ఆయన అన్నారు.

అనగా యింతవరకు యీ నాలుగు రోజుల లోను దాదాపు కోటి రూపాయల నష్టం వచ్చిందన్నమాట.

ఈ సమ్మె తగినదని గుర్తించబడిన కార్మికుల సంఘాలు సంపో యిచ్చినా వారి మాట వినకపోగా నేడు యింకా కొంత పోబరుకానివారి సంఖ్య హెచ్చిందన్నారు. అయితే వారి స్థితిగతులు 1951 లో రాజాధ్యక్ష సంఘంవారు పరిశీలించి కొన్ని నిర్ణయాలు చేశారని అవి అమలులోవున్నవని, యిప్పుడు వారి స్థితిగతులు పునఃపరిశీలన జరుగు తున్నదని ఒక్క ఫైర్మన్‌ల పనిని స్తంభింపజేసి ప్రభుత్వాన్ని బెదిరింపచూడడం సమంజసం కాదని అన్నారు.

అవసరమైనంతవరకు అన్ని సెక్షనులలోను ప్రయాణాలు జరుగడానికిరైళ్ళనడుపుతున్నామని 337—338 రైలు హైదరాబాద్ విజయవాడల మధ్య నేటి నుంచి నడుస్తున్నాయని కాజీపేట—వార్ధాల మధ్య కూడా రెండు రైళ్ళు నడుస్తాయన్నారు. మద్రాసు—ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్సు 17—18 బండ్లు నడపవు అన్నారు.

ఫైర్మన్‌ల సమ్మెగురించి, తత్ఫలితంగా ఏర్పడిన పరిస్థితి గురించి దక్షిణమధ్యరైల్వే అధికారులు యీక్రింది పత్రికా ప్రకటన జారీచేశారు :

విజయవాడ, సికింద్రాబాద్ డివిజనులో కొందరు ఫైర్మన్‌లు హఠాత్తుగా విధులకు గైరుహాజరు కావటం మూలంగా, లగ్గింపబడిన ప్యాసెంజర్ బండ్లను ఇంకా పునరుద్ధరించటం సాధ్యంకాకపోయినందుకు దక్షిణ మధ్యరైల్వే నిర్వాహకవర్గం చాల విచారిస్తున్నది.

ఈ రెండు డివిజన్‌లలో అధికసంఖ్యాకులయిన ఫైర్మన్‌లు, విదేయతను, రైళ్ళు నడుపుటకు సంసిద్ధతను వ్యక్తం చేసివున్నారు కాని, గైరుహాజరయే ఫైర్మన్‌లలో త్రీవ వర్గంవారు బెదిరింపుచర్యలకు, అక్కడక్కడ దౌర్జన్యచర్యలకు దిగటంవలన, విదేయులైన వారు పనికి హాజరుకాలేకపోతున్నారు.

ఇందువలన అత్యవసర గూడ్స్ రాకపోకలను కొంతవరకు నిర్వహించటానికి, ప్యాసెంజరు రైళ్ళను రద్దుచేయటం రైల్వే పాలకవర్గానికి తప్పనిసరి అయినది.

"ఆంధ్రప్రదేశ్‌లో డెల్టాప్రాంతాల నుంచి ఆహార వ్యాపారస్థులు సేకరించిన బియ్యం కొరత వల్ల కేరళ ఎగుమతులు, మహారాష్ట్రలోని పెద్దమొత్తంలో రవాణా చేయవలసి వున్నసందర్భంలో, ఈ మూకఉమ్మడి గైరుహాజరు ఇబ్బంది ఏర్పడింది. దక్షిణమధ్య రైల్వే జూన్‌నెలలో 85 వేల టన్నుల బియ్యం ఆంధ్రప్రదేశ్‌నుంచి రవాణా చేసింది. అదే స్థాయిలో ఈనెలలోను రవాణా చేయాలని సంకల్పించింది. కాని ఫైర్మన్‌ల ప్రస్తుత చర్యల వలన రైల్వే వారి ఏర్పాట్లన్నీ భంగం అయినవి. ఈ నెల నాల్గవ తేదీ నుంచి 7వ తేదీ వరకు 1653 టన్నుల బియ్యం మాత్రమే తరలించబడింది. రోజుకు సగటున 3500 టన్నులు రవాణా చేయాలని మొదట సంకల్పించబడింది.

"పంజాబ్ హర్యానాలనుంచి వచ్చిన గోధుమ వ్యాగనులు కూడా వివిధ స్టేషనులలోను, మార్షలింగ్ యార్డులలోను పడివున్నవి. ఉన్న పీసిల్ ఇంజనులు ఉపయోగించి సాధ్యమయినంత శీఘ్రంగా వాటిని తరలించుటకు ఏర్పాట్లు చేయబడుతున్నవి.

"భద్రావతి, నాగపట్టణంలోని స్టీల్ రోలింగు మిల్లులు ముడివార్తాలకై బెంగాల్, బీహార్‌లనుంచి రావలసిన బొగ్గుపై ఆధారపడి వున్నవి. ఉత్తరాదిని భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్‌లోని ఉక్కు కర్మాగారాల్లో తయారయే ఉక్కుదిమ్మలపై ఆధారపడి, వున్నవి. గుడ్స్‌రైళ్ళు రాకపోతల్లో స్తంభన వలన ఇప్పటికే ఆ మిల్లులు పనిచేయటంలో కొంత ఆటంకం ఏర్పడింది. ప్రస్తుత పరిస్థితులే కొనసాగితే, యీ ఫ్యాక్టరీలు ముడిసరుకుల విషయంలో తీవ్రసంక్షోభం ఎదుర్కొనవలసి వస్తుంది.

"నెల్లూరులో బేసిన్‌బ్రిడ్జిలో థర్మల్ విద్యుత్కేంద్రాలకు కావలసిన బొగ్గు సింగరేణి నుంచి వెళ్ళాలి. నెల్లూరు విద్యుత్కేంద్రంలో బొగ్గు తగ్గిపోతున్నదని రైల్వేకు వార్తలు చేరాయి.

దాల్మియాపురం, విజయవాడ, బుగ్గానిపల్లి సిమెంటు ఫ్యాక్టరీలు కూడా బొగ్గు సప్లయిలు త్వరగా జరిపించవలసిందనీ, బొగ్గు కొరత ఏర్పడినట్టు విజ్ఞప్తి చేసినవి.

"ఫైర్మన్‌ల అక్రమమైన మూకఉమ్మడి గైరుహాజరువలన అనేక ఇబ్బందులు ఏర్పడినా, పై పరిశ్రమలన్నిటికీ, ఇంకా తదితర పరిశ్రమలకు, సరుకురవాణా పుష్ప డీసెల్ ఇంజన్‌లతో సాధ్యమయినంత ఎక్కువగా చేయగలమని హామీ ఇస్తున్నాము.

"పని పరిస్థితులు మార్చుచేయాలనీ, పని గంటలు తగ్గించి, జీతాలస్కేళ్ళు, కరువు భత్యంరేట్లు పెంచాలనీ కోరుతూ కొందరు ఫైర్మన్‌ల అక్రమంగా మూకఉమ్మడి గైరుహాజరుకు దిగినట్లు అర్థం అవుతోంది. ఫైర్మన్‌ల పనిగంటలు, వారికి వర్తించే ఉద్యోగ నిబంధనల ప్రకారం నిర్ణయించబడేవి. అవి మార్చాలంటే, "అఖిల భారతస్థాయి సమస్య, ఆర్థిక సమస్య" తలఎత్తుతవి. అదేవిధంగా జీతాలు, కరువుభత్యం పెంపుదల కూడా "అఖిల భారత" సమస్యగా పరిశీలించవలసి వుంటుంది. పెంపుదల చేయటంలో క్రమం, అక్రమం ఆటుంటి, వన్నులు చెల్లించేవారిపై అధిక భారం పడుతుంది.

"ఫైర్మన్‌లు విధులకు గైరుహాజరవటం కొనసాగిస్తే, అధిక్రమ శిక్షణ ఉల్లంఘన అవుతుంది. 1968 జూలై 10వ తేదీ రాత్రిలోగా, వారు విధులకు తిరిగి హాజరు కావాలని ఆదేశించబడింది. వారలా చేయనివక్షంలో, తీవ్రమయిన క్రమశిక్షణచర్యలకు పాత్రులవుతారు."

దక్షిణ రైల్వే నోటీసు

మధుర్వై, జూలై 8: సమ్మె చేస్తున్న ఫైర్మన్‌లు 10 వ తేదీ అర్ధరాత్రిలోగా డ్యూటీలో చేరనప్పుడు, చట్ట విరుద్ధంగా సమ్మెచేసినట్టు పరిగణించబడుతుందనిదాని ఫలితాలను వారు అనుభవించవలసి వస్తుందని దక్షిణ రైల్వేవారు నేడు నోటీసులు జారీ చేశారు.

మద్రాసు, జూలై 8: దక్షిణ మధ్యరైల్వేలో ఫైర్మన్లసమ్మె ఫలితంగా మద్రాసు—కొచ్చిన్—తూత్తుకుడి రేవుల నుంచి ఆహార ధాన్యాలు, ఎరువుల రవాణాకు అవరోధం ఏర్పడింది. ఒక ప్రకటన ద్వారా దక్షిణ రైల్వే వారు ఈ విషయం తెలియ జేశారు.

ఢిల్లీ - మద్రాస్ రైళ్ళు కొన్ని మార్పులు

న్యూఢిల్లీ, జూలై 8: ఇక్కడ నుంచి దక్షిణాదికి వెళ్ళే రైళ్ళుకొన్ని, ఫైర్మన్‌ల సమ్మె కారణంగా అవి చేరవలసిన కేంద్రాలకు కాక, దిగువ ప్రాంతాలలోనే ప్రయాణం చేయగలవని ఉత్తర రైల్వేవారు నేడు ప్రకటించారు. ఆ ప్రకటనలో యిలా వుంది:—

దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ (21 డి. ఎస్.22అప్) న్యూఢిల్లీ—హైదరాబాద్ మధ్య నడుస్తుంది. అలాగే జనతా ఎక్స్‌ప్రెస్ (17 డి. ఎస్. 18 అప్) న్యూఢిల్లీ నాగపూర్ మధ్య నడుస్తుంది.

గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ సర్వీసు (15 డి. ఎస్. 16 అప్) మామూలుగా న్యూఢిల్లీ మద్రాసుల మధ్య నడుస్తుంది.

ప్రయాణీకులు ప్రయాణానికి బయలు దేరేముందు ఈ రైలు ప్రయాణాలను గురించి వివరాలు ముందుగా ఢిల్లీ స్టేషన్‌లో అడిగి తెలుసుకోవాలని కూడా ఉత్తర రైల్వేవారు ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

విజయవాడ హైదరాబాద్ మధ్య మరికొన్ని రైళ్ళు

రేపటి నుంచి నడక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 8: హైదరాబాద్ విజయవాడల మధ్య 337 డవును, 338అప్ ప్యాసెంజరు రైళ్ళు రేపటినుంచి తిరిగి ప్రారంభించబడతాయని దక్షిణ మధ్య రైల్వే నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ఈ రైళ్ళలో విజయవాడ, సికింద్రాబాద్‌ల మధ్య పాలవ్యాను కూడా చేర వేయడం జరుగుతుంది.

కాజీపేట, వార్ధాల మధ్య, నెం 395 డవును, 396 అప్ ప్యాసెంజరు బండ్లు కూడా రేపటి నుంచి తిరిగి నడప బడతాయి.

తిరిగి తెలియ పర్చేవరకు, 17అప్, 18 డవును, మద్రాసు — ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ బండ్లు దక్షిణ మధ్య రైల్వేలో నడవవు.

397 డవును, 398 అప్ కాజీపేట—విజయవాడ ప్యాసెంజరు బండ్లు, కాజీపేట కొండపల్లిల మధ్య మాత్రమే నడుస్తాయి. ప్రయాణీకుల సౌకర్యార్థం కొండపల్లి—విజయవాడల మధ్య, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ బస్సులు నడిపే ఏర్పాట్లు చేయబడినట్లు పై పత్రికా ప్రకటన తెలియ చేస్తున్నది.

న్యూయార్క్, జూలై 8 : రాక్‌ఫెల్లర్ సెంటర్‌లోని జపాన్ టూరిస్ట్ సంస్థ కార్యాలయ భవనంలో నిన్న మధ్యాహ్నం బాంబు ప్రేలి కిటికీల అద్దాలన్నీ బద్దలై పోయాయి. ఒక తల్లి, పిల్ల కొద్దిగా గాయపడ్డారు.



ఫైర్మన్ల సమ్మె ఫలితంగా' దక్షిణ మధ్య రైల్వే మండలంలో ప్యాసెంజర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లనేకం రద్దు యబడినందున విజయవాడ నుంచి వెళ్లే ప్యాసెంజర్ రైళ్లుగానీ వచ్చే ప్యాసెంజర్ రైళ్లుగాని లేక నిర్మానుష్యంగాఉన్న విజయవాడ రైల్వే స్టేషన్ దృశ్యం. రాత్రింబగళ్లు వందలాది ప్రయాణీకులతో రద్దీగాఉండే విజయవాడ స్టేషన్ ఈ విధంగా ఉండటం అపూర్వం.

"తిమ్మారెడ్డిపై ఆరోపణలకు తగిన సాక్ష్యాధారాలు లేవు"

వాయిదాతీర్మానాలుత్రోసివేస్తూసభాపతితీర్పు: నిరసనగా అసెంబ్లీనుంచిప్రతిపక్షసభ్యులవాకౌట్

పేట్రియేట్‌లోపడిన వార్త తప్పని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 8:

హరిజనులను గురించి వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చేసినట్లు చెప్పబడుతున్న వ్యాఖ్యలపై శాసన సభలో చర్చకు ప్రతిపక్షాలచే ప్రతిపాదించబడిన వాయిదా తీర్మానాలకు చెప్పుకోదగ్గ సమాచారం, ఋజువైన వాస్తవాల ప్రాతిపదిక లేనందున, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు వాటిని త్రోసివేశారు.

సభాపతి తీర్పుపట్ల అసంతృప్తులైన ప్రతిపక్ష సభ్యులు తమ తీర్మానాలలోని విషయంపై తమ అభిప్రాయాలుతెల్పడానికి అవకాశమివ్వాలని సభాపతిలో వాదించడం ప్రారంభించారు. అయితే తాము తీర్పు యివ్వడం పూర్తి అయి పోయింది గనుక తీర్మానాల స్వీకరణ గురించి ఎలాంటి చర్చకు అనుమతించజాలమని సభాపతి స్పష్టంగా చెప్పారు.

ప్రతిపక్ష సభ్యులు తమ వాదన కొనసాగించడానికి ప్రయత్నించగా, కాంగ్రెస్ సభ్యులు లేచి సభాపతి తమ తీర్పులుచ్చిన తర్వాత తీర్మానాలపై సభ్యులకు నమ్మకాలే పొక్కువున్నదా అని సవాలు చేశారు.

ప్రతిపక్ష సభ్యులలో తమకైఖరిని మార్చుకునే దోరణి కనిపించకపోవడంతో సభ ఉద్రిక్తపై కొద్ది నిముషాలపాటు గందరగోళం ప్రవర్తిల్లింది. ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెస్ సభ్యులు వాగ్వాదానికి తలపడ్డారు. అప్పుడు సభలోని పైకులు పని చేయకుండా నిలిపివేయడంతో విలేఖరులకు ఏమీ వినరాలేదు.

అతివాద, మితవాద కమ్యూనిస్టు సభ్యులు సభనుంచి 'వాకౌట్' చేయడంతో సభలో ఏర్పడిన గందరగోళం అంతమైంది. వాయిదా తీర్మానాల స్వీకరణ గురించి తమ అభిప్రాయాలను తెల్పడానికి సభాపతి సభ్యులకు అవకాశమివ్వనందుకు నిరసనగా తాము వాకౌట్ చేస్తున్నామని మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు చెప్పారు. కొందరు ఇండిపెండెంట్ సభ్యులు కూడా వారితో బాటు వాకౌట్ చేశారు.

వాయిదా తీర్మానాలను నిరాకరిస్తూ, "శ్రీ తిమ్మారెడ్డి ఆ వ్యాఖ్యలు చేసినట్లు నిర్ణయించడానికి నౌకికమైన లేదా పత్ర రూపమైన అధికారికమైన సాక్ష్యమేదీ లేదని సభాపతి పేర్కొన్నారు. తీర్మానాలకు ఖచ్చితమైన సమాధానగానీ ఋజువైన వాస్తవాలు గాని ప్రాతిపదికగా లేవని తీర్మానాలు అనుమతించడానికి యిది ముఖ్య షరతని సభాపతి అభిప్రాయపడ్డారు.

సభలో ఈ విషయంపై గంటకు పైగా వాదోపవాదాలు జరిగాయి. శ్రీ తిమ్మారెడ్డికి అంటగట్టబడిన ప్రకటనపై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ అభిప్రాయాన్ని ప్రకటించడంలో అది అంతరైనాలు. తమ సహచరునికి అంటగట్టబడిన ప్రకటనపై ఆయన తమ అభిప్రాయం ప్రకటించడం యిదే మొదటిసారి.

ఈ వ్యవహారంపై తమ అభిప్రాయం తెల్పవలసిందని సభాపతి, సభ్యులు కోరినా అభిప్రాయం ప్రకటించడానికి అంతకు ముందు ఆయన అవకాశ త్రూపుతూవచ్చారు.

ఇప్పుడు ఆయన తమ అభిప్రాయం ప్రకటిస్తూ "పేట్రియాట్ పత్రికలో ప్రకటిత మైన వార్త తప్పే గాక దురుద్దేశ్యంతో కూడుకున్నది కూడా" నని అన్నారు.

సభాపతి వాయిదా తీర్మానాలను త్రోసివేస్తూ హరిజనులు, యితర నొదుకబడిన తెగలవారు ఎదుర్కొంటున్న సమస్యలు, అత్యాచారాలు ఈ ఒక్క దేశానికి ఆయుధాలు ఇవ్వటం చోద్యమే!

పాకిస్తాన్‌కు రష్యన్ ఆయుధాల సరఫరా

మాస్కో నిర్ణయం: ఇందిరా గాంధీకి ఢిల్లీలోని రాయబారి ద్వారా వర్తమానం

న్యూఢిల్లీ, జూలై 8:

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయడానికి సోవియట్ యూనియన్ సుముఖంగావున్నది. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి మొన్న శనివారం నాడు ఢిల్లీలోని రష్యన్ రాయబార ప్రతినిధి శ్రీ నికోలాయ్ స్మిర్నోవ్ తెలియజేశారు.

ఆయుధాల సప్లయిలై విజ్ఞప్తి చేయడానికి రష్యా వెళ్లిన పాకిస్తాన్ బృందం కార్యసాధ్యంలో స్వదేశం చేరుకున్నట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ సైన్యాధిపతి జెనరల్ యాహ్యాఖాన్ నాయకత్వాన పాకిస్తాన్ రష్యాకు ఒక సంప్రదింపుల బృందాన్ని పంపింది.

ఈ బృందం సోవియట్ నాయకులకు పాక్ అవసరాలు వివరించి వచ్చింది.

సోవియట్‌యూనియన్ తీసుకున్న యీ నిర్ణయంవల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితులను చర్చించేటందుకుగాను గత సాయంకాలమే కేంద్రమంత్రివర్గం యొక్క విదేశాంగ వ్యవహారాల సంఘాన్ని అత్యవసరంగా సమావేశపరిచినట్లు తెలుస్తోంది.

బహుశా యీ విషయాన్ని రష్యా పర్యటనకై వెళ్లిన రాష్ట్రపతి జాకీర్‌హుస్సయిన్ కాము రష్యన్ నాయకులతో జరిపే చర్చలలో ప్రస్తావించవచ్చును.

రష్యా తీసుకున్న ఈ నిర్ణయంలో సోవియట్—భారత్‌ల మధ్యగల సంబంధాలు కొంత దెబ్బతగులుతుందని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు. ఇదే విషయం రష్యాను భారత్ అనేక సార్లు హెచ్చరించినదే!

అయితే ఈ సరళత నిజమైనో పాకిస్తాన్ ప్రమేయంలో సరే దేశము పొందని పాకిస్థాన్ పొందగలుగుతున్నది. ప్రమేయంలోని యథార్థ వైర భావాలుగల దేశాలు దెబ్బ తగ్గి, అవి తెగిపోయాలు ఈ ఒక్క దేశానికి ఆయుధాలు ఇవ్వటం చోద్యమే!

డ్రైనేజి సెస్సు బిల్లు

ప్రభుత్వానికి విచక్షణ అధికారాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 8: 1968 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ (కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలు) మురుగు నీటి పారుదల సెస్సుబిల్లు నివేదికను సెలక్టు కమిటీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభకు సమర్పించారు.

శాసనసభలో బిల్లును జూన్ 26 వ ప్రవేశపెట్టారు. 29 వ తేదీన బిల్లును సెలక్టు కమిటీకి నివేదించాలని నీటిపారుదల మంత్రి ప్రతిపాదించారు. ఆ రోజుననే సభవారు ఆమోదించారు.

సంఘంవారు మొత్తం నాలుగు పర్యాయాలు సమావేశమైనారు.

తలవని తలంపుగా రైతులకు ఏదైనా యీతిబాధ సంభవించిన సందర్భంలో భూస్వామి లేదా భూస్వాములకు మురుగునీటి పారుదల పన్ను చెల్లింపు విషయంతో పూర్తిగా మాఫీ చేయడం లేదా తగ్గించడంతో పూర్తిగా అధికారాన్ని ప్రభుత్వానికి యివ్వడానికి ఒక కొత్త నిబంధన చట్టంలో ఉండాలని యీ సంఘం సిఫారసుచేసింది.

కొల్లూరి కోటేశ్వరరావు ఎన్నిక

కృష్ణా ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి

(స్వకీయ విలేఖరి)

బందరు, జూలై 8 : కృష్ణాజిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గంనుంచి శాసనమండలికి శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు ఎన్నికైనట్లు రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించారు. నాలుగవ లెక్కింపు తర్వాత ఫలితం ప్రకటించబడింది.

వోట్ల వివరాలు :

మొత్తం వోట్లు : 3413.

పోలైన వోట్లు : 3309

చెల్లని వోట్లు : 40.

శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు	1646.
శ్రీ పి. శ్రీరామమూర్తి	1246.
శ్రీ ఎం.వి. కృష్ణారావు	331.
శ్రీ అరికిపూడి పూర్ణచంద్రరావు	33.
శ్రీ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు	3.
శ్రీ బి. రత్నప్రసాద్	135.

ప్రధాని జపాన్ సందర్శన

న్యూఢిల్లీ, జూలై 8 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అక్టోబర్ రెండవ పక్షంలో జపాన్ సందర్శిస్తారని భారత్‌లో కొత్తగా నియమించబడిన జపాన్ రాయబారి శ్రీ షిన్ సకూహెూసెర్ నేడిక్కడ చెప్పారు.

అయితే ఇంకా ఫలానా తేదీ అంటూ నిర్ణయం కాలేదని, శ్రీమతి గాంధి ఆగమనం కోసం జపాన్ ప్రజలు ఎదురుచూస్తున్నారని ప్రధాని పర్యటనవల్ల, ఉభయ దేశాల సంబంధాలు మరింత వృద్ధి కాగలవని ఆయన అన్నారు.

రష్యాలో రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్

మాస్కో విమానాశ్రయంలో ఫోడ్గోర్నీ, కొసిగిన్ ప్రభృతుల ఘన స్వాగతం

మాస్కో, జూలై 8:

సోవియట్ యూనియన్‌లో 10 రోజుల అధికారపర్యటనకై రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ నేడిక్కడకు వచ్చారు.

వ్నుకువో విమానాశ్రయంలో భారత రాష్ట్రపతికి, సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఫోడ్గోర్నీ, ప్రధాని అలెక్సీ కొసిగిన్ తదితర సోవియట్ నాయకులు ఘనస్వాగతం ఇచ్చారు.

రాష్ట్రపతి హుస్సేన్‌భారతీయ వైమానిక దళంజెట్ విమానం నుంచి దిగగానే, అక్కడకు చేరిన సోవియట్ ప్రజలు, సోవియట్ భారత కాగితపు పతాకాలను వీచారు.

డాక్టర్ జాకీర్‌హుస్సేన్ గౌరవార్థం, విమానాశ్రయం వద్ద శతఘ్నులు పేల్చబడినవి. విమానాశ్రయంలో భారత సోవియట్ పతాకాలు ఎర్రు స్తంభాంపై నుంచి రెపరెపలాడినవి. విమానాశ్రయం నిర్మాణ ఎర్రచు సోవియట్ బాలలు, డాక్టర్ హుస్సేన్‌కు పూగుత్తులు, ఎర్రగులాబీలు బహూకరించారు.

సైనిక వాద్యబృందం భారత్, సోవియట్ యూనియన్ జాతీయ గీతాలను ఆలాపించగా డాక్టర్ హుస్సేన్ గౌరవ వందనం స్వీకరించారు.

1965, 1967 సంవత్సరాలలో, సోవియట్ రాజధాని మీదుగా వెళ్ళివున్నప్పటికీ, సోవియట్ యూనియన్‌కు యిదే రాష్ట్రపతి తొలి పర్యటన.

డాక్టర్ హుస్సేన్ మాస్కోలో దిగినప్పుడు వాతావరణం చల్లగా (నీడలో 30 డిగ్రీలు సెంటీగ్రేడు) అహ్లాద కరంగా ఉన్నది. భారత రాష్ట్రపతి తమలో భారతీయ చేవేదిని వెంట తెచ్చారని ఒక సోవియట్ అధికారి

(మిగతా 6 వ పేజీలో)

(మిగతా 2 వ పేజీలో)

కావలెను

నెలకు రు. 100 నుండి రు. 500 వరకు తమనివాసమేశలోసంపాదించుటయందు ఆసక్తిగల పనివారు కావలెను. మా టెరిలిన్ షర్టింగు సూటింగ్, శాల్వార్ క్లాత్‌కు ప్రసిద్ధి. డివిజనుగా నంపెడము Kirti Textile Mills, Ludhiana.

నెలకు రు. 10/– వంతున వెల్లించి తేలికగా అల్‌పరల్డ్ ట్రాన్సిస్టర్ సొంతంచేసికొనండి. ప్రపంచవ్యాప్తిగా వరల్డ్ వైడ్ పోర్టబుల్ 3 బ్యాండ్ జపాన్ మోడల్. ప్రతి గ్రామానికి, నగరానికి పంపబడును. వేడే వ్రాయండి.
ALL WORLD AGENCY
Kalyanpura, Delhi-6.

బహిరంగ ప్రకటన

మా కంపెనీలో ఉద్యోగము చేయుచుండిన శ్రీ ఎస్. ఆయలనాయుడు, 15—6—68 తేదీనుండి మా కంపెనీ ఉద్యోగము నుండి మానివేసినారు అని యామమ్మంతికి యీ ప్రకటనద్వారా యెరుక చేయడమైనది. ఎస్. భద్రినాథ్, ప్రొప్రయిటర్: మెసర్స్: వి. ఎం. భద్రుయనాయుడు & సన్, టింబర్ మర్చెంట్స్, 9/10, సెకండ్ లైన్ బీచ్, మద్రాస—1, తేది 5, జూలై 1968.

మిషనరీ అమ్మకము

సిద్ధముగనున్న స్వదేశునుండి లేథులు, షేపర్స్, డ్రిల్లింగ్, వెర్టికల్/ కంప పని, గారేజి యంత్రములు, ప్రింటింగు యంత్రములు వగైరాలను H·M·C మిక్సు ఇన్వగలరు. పాయిదారు చెల్లింపుపై యంత్రములు వెంటనే పొందుటకు ప్రారంభంలో కొంత డబ్బు తప్పకుండా చెల్లించవలెను. కావలసిన ఇతర వివరములు పొందుటకు యంత్రముల ప్రదర్శన చూచుటకు మా అందమైన సోరూమునకు రమయచేయుండి.

Hindustan Machine Craft, 286, Linghi Chetty Street, Madras-1.

కావలెను

పోట్రాగ్రాఫ్ అర్జిస్టు మంచి పనితనం గలవారు కావలెను. వివరములకు:—
ఓరియంటల్ స్టుడియో,
బరంపురం (గంజాం)

నందికొట్కూరు డిస్ట్రిక్టు మున్సఫు కోర్టు

O. P. 5/68

1. గజ్జల నాగరత్నమయ్య, 2. గజ్జల అన్నపూర్ణమ్మ—అర్జిదార్లు,

అర్జిదార్లు చేటు గజ్జల వెంకటస్వామికి రాజా నారాయణశెట్టి యివ్వవలసిన ప్రాంసరి బాకీ రాబట్టుకొనుటకు తమ పేర స్వకషన్ సర్టిఫికెట్టు దుర్వినియోగపరచినదిగా అర్జి దాఖలు చేసినారు. ఆక్షేపణ గలవారు 22—7—68 తేది సై కోర్టులో ఉ॥10గం॥కు హాజరయి తెలుపుకోవలెనని తెలియపర్చినది.

కర్నూలు 3-7-68 } ఆర్. సి. సుబ్బయ్య, అర్జిదార్ల అడ్వకేటు.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ డివిజన్ ఆఫీసు యన్సూరెన్స్ పాలసీ పోయినది

శ్రీమతి అక్కాకుల శిరమ్మ, మిడ్‌వైఫ్, గవర్నమెంట్ స్త్రీల పిల్లల ఆసుపత్రి, ఆర్ నగరి లైఫ్‌ఇన్సూరెన్స్ పాలసీ నం.1264 509 పోయినట్లు మాకు నోటీసు యివ్వబడినది. దీనికి సదరు పాలసీ యివ్వబడును. కావున పాలసీ లక్షేపణ గలవారు ఈ తేదీనుండి ఒక నెలలోపుగా మాకు రాయజేయవలెను.

హైదరాబాద్, తేది 11-6-68 | ఎస్. హోమ్‌జీ, డివిజనల్ మేనేజరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

గుంతకల్లు, సెంట్రల్ వర్క్‌షాపు నందు వాడుకయున్న మిగిలిపోయిన, వాడకమునకు పనికొచ్చు, యిక్కడ ఉపయోగించని సామగ్రి "వేలం అమ్మకమునకై సీల్డు టెండర్లు "డ్రిప్లికేటు"లో "టెండరు ఉన్నట్టే ఉన్న బాక్సులో" అను పద్ధతిలో యీ క్రింది సంతకము దారునిచే, 25—7—68 తేది సా. 5గంటలకు ముందుగా అందుకొనబడి, 26—7—68 తేదీ మ. 2 గంటలకు ఆ సమయమున హాజరైయున్న టెండరర్లు లేక వారి అధికారము పొందిన ప్రతినిధులమందు తెరువబడును. టెండర్ కవరుమీద '..... తేదీ దాఖలు కావలసిన టెండరు స్పెసిఫికేషన్ నెం.....; ధరావతు క్రింద చెల్లించవలసిన సొమ్మునకు డిమాండ్ డ్రాఫ్ట్ నెం.....జతపరుచబడినది'' అని వ్రాయవలెను.

వరుస నెం.	టెండరు అమ్ముచుమారు అర్హము సామగ్రుల వివరము	టెండరు స్పెసిఫికేషన్ నెంబరు.
1.	ఇనుము మరియు ఉక్కు సామగ్రి. ఆస్ బెడ్‌టాప్ ప్యాంగు వగైరా.	SE/O/ATP/42/68—69
2.	స్టైపులు మరియు స్టైపు ఫిట్టింగులు	SE/O/ATP/43/68—69
3.	ఎలెక్ట్రికల్ గమ్ము, కేబుల్స్ & విడి భాగములు.	SE/O/ATP/44/68—69
4.	విడి మరమ్ములు, యంత్రములు ఎలెక్ట్రికల్ సామానులు & యితర సామగ్రి.	SE/O/ATP/45/68—69
5.	డీసెల్ జనరేటింగ్ సెట్స్‌కు విడి భాగములు.	SE/O/ATP/46/68—69
6.	ఎల్. డి. ఆయిల్, భారీ నూనె మరియు గ్రీసు నందులు (జనరేటర్లు) వగైరా.	SE/O/ATP/47/68—69

టెండర్లు సెంట్రల్ టెండరింగ్ వారు సదరు టెండరు స్పెసిఫికేషన్లను సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్, ఎ. పి. స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు, అనంతపురం వారి ఆఫీసు నుండి ఎక్కొక్క స్పెసిఫికేషన్‌కు రు. 6—18 వంతున లోబ్రుమిగా లేక డిమాండ్ డ్రాఫ్టుగా తేది పనిదినాల్లోగా చీఫ్ ఎకౌంటెంట్/సెక్రటరీ/- బోర్డు లోపల సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, అనంతపురం వారికి చెల్లించబడినట్లు నంపి పొందవలెను. టెండర్లు, స్టాంపుతో అర్థించు అంగీకరించబడవు. టెండరు స్పెసిఫికేషనుకై చేసిన చెల్లింపులు యే స్థితిలో కూడా తిరిగి ఇవ్వబడదు.

స్థలము : అనంతపురం
తేది: Rayalanger
పోస్టు:— 19.

(సం) జె. కృష్ణాచార్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్,
ఎ. పి. స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు, అనంతపురం

డి. ఎం. కె. విజయకారణం

(సజలమే తాత్కాలిక భావోద్వేగమేనని నిజలింగప్ప వివరణ

మద్రాసు, జూలై 7 : మద్రాసురాష్ట్రంలో డి. ఎం. కె. సార్వత్రిక ఎన్నికలలోనూ దరిసిలా జరిగిన ఎన్నికలలోనూ విజయం సంపాదించడానికి ప్రజలలో తాత్కాలికంగా పెల్లుబలా వచ్చిన భావోద్వేగమే కారణమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు ఇక్కడ చెప్పారు.

న్యాయవాదులు ఈ పెల్లుబకు కారణాలను కనుగొని, ప్రజాసామాన్యం తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్మరించకుండా సంగరి సందర్భాలు వారికి వివరించాలనికూడా శ్రీ నిజలింగప్ప సభ్యులకు— ఢిల్లీలో కాంగ్రెసు న్యాయవాదులకు ఉద్బోధించి ప్రసంగిస్తూ తెలిపారు.

సామాజిక, ఆర్థిక, సమస్యలపై తాత్విక దృష్టిగాని, సమగ్రమైన వైఖరిగాని లేని ఒక విన్న పార్టీ డి.ఎం.కె. అనీ, అది తన నిజయానికి నిమిత్తం ఇటీవలుంచై ఆధారపడిందని ఆయన అన్నారు.

దేశంలో పటిష్టమైన ప్రతిపక్షం ఉండాలని అనుకొనినని శ్రీ నిజలింగప్ప అంగీకరించారు. అయితే దురదృష్టవశాత్తు తానాడు విల్లరవల్లర పార్టీలు మాత్రమే వచ్చాయనీ, ఇనిలుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయజాలవని పశ్చిమబెంగాల్‌లో నిరూపితమైనదని ఆయన వివరించారు.

మహిళలకు సూచన

అరాజకత్వం ఎక్కడ కనిపించినా ఆందోళన జరుపవలసిందని శ్రీ నిజలింగప్ప నేడు దేశంలోని మహిళలకు నిజప్తి చేశారు.

ఈ ఉదయం మహిళా కాంగ్రెసు సమావేశంలో ప్రసంగిస్తూ మద్రాసుక్షేత్రంలో శాంతిభద్రతల పరిస్థితి దెబ్బతిన్నదనీ, మహిళలు రాత్రి పూట ఇళ్లు విడిచి వెళ్లడానికి వీలులేనంతగా భద్రత లోపించిందనీ పేర్కొన ఫిర్యాదులు వస్తున్నవనీ, కాంగ్రెసుకక్షార్థులు అధికారంలోకి వచ్చిన పెక్కు ఇతర రాష్ట్రాలలోకూడా పరిస్థితి ఇదే విధంగా ఉన్నదని శ్రీ నిజలింగప్ప తెల్పారు.

కావలెను

పోట్రాగ్రాఫ్ అర్జిస్టు మంచి పనితనం గలవారు కావలెను. వివరములకు:—
ఓరియంటల్ స్టుడియో,
బరంపురం (గంజాం)

నందికొట్కూరు డిస్ట్రిక్టు మున్సఫు కోర్టు

O. P. 5/68

1. గజ్జల నాగరత్నమయ్య, 2. గజ్జల అన్నపూర్ణమ్మ—అర్జిదార్లు,

అర్జిదార్లు చేటు గజ్జల వెంకటస్వామికి రాజా నారాయణశెట్టి యివ్వవలసిన ప్రాంసరి బాకీ రాబట్టుకొనుటకు తమ పేర స్వకషన్ సర్టిఫికెట్టు దుర్వినియోగపరచినదిగా అర్జి దాఖలు చేసినారు. ఆక్షేపణ గలవారు 22—7—68 తేది సై కోర్టులో ఉ॥10గం॥కు హాజరయి తెలుపుకోవలెనని తెలియపర్చినది.

కర్నూలు 3-7-68 } ఆర్. సి. సుబ్బయ్య, అర్జిదార్ల అడ్వకేటు.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ డివిజన్ ఆఫీసు యన్సూరెన్స్ పాలసీ పోయినది

శ్రీమతి అక్కాకుల శిరమ్మ, మిడ్‌వైఫ్, గవర్నమెంట్ స్త్రీల పిల్లల ఆసుపత్రి, ఆర్ నగరి లైఫ్‌ఇన్సూరెన్స్ పాలసీ నం.1264 509 పోయినట్లు మాకు నోటీసు యివ్వబడినది. దీనికి సదరు పాలసీ యివ్వబడును. కావున పాలసీ లక్షేపణ గలవారు ఈ తేదీనుండి ఒక నెలలోపుగా మాకు రాయజేయవలెను.

హైదరాబాద్, తేది 11-6-68 | ఎస్. హోమ్‌జీ, డివిజనల్ మేనేజరు.

విశాఖలో కార్మిక సమ్మెకు స్వస్తి

రేషనింగు బియ్యం సరఫరా

("స్వకీయ విలేఖరి") విశాఖపట్నం, జూలై 8 :

గత మంగళవారంనుంచి సమ్మెచేస్తూ వస్తున్న ఆహారధాన్యాల వాణిజ్యసంస్థ కార్మికులు సమ్మె స్వచ్ఛందంగా పనిలోచేరారు.

ప్రభుత్వ ఆహారధాన్యాలు బియ్యం కార్మికులు చేసిన సమ్మె చట్టవిరుద్ధమైనదనీ, సమ్మెలోఉన్న మూడువందలమంది కార్మికులను సస్పెన్షన్‌లో ఉంచడం జరిగింది.

సమ్మెకు సంబంధించిన సంపి చెన్నైలోను న్యాయసంబంధమైన సలహాలు పొందిన వారు పనిలో చేరారు. కార్మిక నాయకులు శ్రీ సదాశివరావు సమక్షంలోనే, పర్చుకుంటు బియ్యంసిబ్బంది విడుదల నేపథ్యంలో ప్రారంభమైంది.

బౌద్ధభాషపై సమావేశం

ఉపాధ్యాయులనుమినహాయించి నిరసనకు ప్రభుత్వంపై విమర్శ

హైదరాబాద్, జూలై 8 : రెండేళ్లు ఇంటర్మీడియెట్ పాఠ్యప్రణాళికలో నుంచి బౌద్ధ భాషను తొలగించి ప్రాచీన భాషగా చేయటం నిరసిస్తూ ఈ ఎన్నికలలోనూ విజయం సంపాదించడానికి ప్రజలలో తాత్కాలికంగా పెల్లుబలా వచ్చిన భావోద్వేగమే కారణమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు ఇక్కడ చెప్పారు.

న్యాయవాదులు ఈ పెల్లుబకు కారణాలను కనుగొని, ప్రజాసామాన్యం తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్మరించకుండా సంగరి సందర్భాలు వారికి వివరించాలనికూడా శ్రీ నిజలింగప్ప సభ్యులకు— ఢిల్లీలో కాంగ్రెసు న్యాయవాదులకు ఉద్బోధించి ప్రసంగిస్తూ తెలిపారు.

సామాజిక, ఆర్థిక, సమస్యలపై తాత్విక దృష్టిగాని, సమగ్రమైన వైఖరిగాని లేని ఒక విన్న పార్టీ డి.ఎం.కె. అనీ, అది తన నిజయానికి నిమిత్తం ఇటీవలుంచై ఆధారపడిందని ఆయన అన్నారు.

దేశంలో పటిష్టమైన ప్రతిపక్షం ఉండాలని అనుకొనినని శ్రీ నిజలింగప్ప అంగీకరించారు. అయితే దురదృష్టవశాత్తు తానాడు విల్లరవల్లర పార్టీలు మాత్రమే వచ్చాయనీ, ఇనిలుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయజాలవని పశ్చిమబెంగాల్‌లో నిరూపితమైనదనీ ఆయన వివరించారు.

మహిళలకు సూచన

అరాజకత్వం ఎక్కడ కనిపించినా ఆందోళన జరుపవలసిందని శ్రీ నిజలింగప్ప నేడు దేశంలోని మహిళలకు నిజప్తి చేశారు.

ఈ ఉదయం మహిళా కాంగ్రెసు సమావేశంలో ప్రసంగిస్తూ మద్రాసుక్షేత్రంలో శాంతిభద్రతల పరిస్థితి దెబ్బతిన్నదనీ, మహిళలు రాత్రి పూట ఇళ్లు విడిచి వెళ్లడానికి వీలులేనంతగా భద్రత లోపించిందనీ పేర్కొన ఫిర్యాదులు వస్తున్నవనీ, కాంగ్రెసుకక్షార్థులు అధికారంలోకి వచ్చిన పెక్కు ఇతర రాష్ట్రాలలోకూడా పరిస్థితి ఇదే విధంగా ఉన్నదనీ శ్రీ నిజలింగప్ప తెల్పారు.

తిరుపతి దేవస్థానం కొత్త ఏడుగురు

గోపురాలు, జూలై 8 : ఇటీవల తిరుపతిలో ఉదయం (దక్షిణ వైపున) సమావేశమైన "సమయోచిత" అలయాల తిరుపతి దేవస్థానం ఏడుగురు సభ్యులు ఉంటుంది.

ప్రస్తుతం ఈ ఏడుగు సభ్యులలో నమోదయిన ఇతర ఏడుగురులలో కలసి ఉంటుందట. త్వరలోనే ఈ ఏడుగురు దేవస్థానాలు తీసుకువచ్చి తిరుమల తిరుపతి దేవస్థానం ఏడుగురు ఉంటుంది.

ప్రస్తుతం ఈ ఏడుగు సభ్య

మతతత్వం, వేర్పాటు ధోరణి గల పార్టీలు

దేశానికి వినాశహేతువులని కాంగ్రెసుఅధ్యక్షుడు నిజలింగప్ప హెచ్చరిక

మద్రాసు, జూలై 7:

మతతత్వంతోను, వేర్పాటు సిద్ధాంతాలతోను పనిచేస్తున్న రాజకీయ పార్టీలవల్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని, ఇలాంటి పార్టీలు మంచి చేయడానికి బదులు దేశం ముక్కచెక్కలు కావడానికి దోహదపడతాయని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ గట్టిగా హెచ్చరించారు.

ఈ బహిరంగసభ మెరినాబీచ్‌లో ఏర్పాటు చేయబడింది.

దేశంలోవున్న కాంగ్రెసేతర పార్టీలపూర్వపు చరిత్రను క్లుప్తంగా వివరించి, వీటిలో చాలా పార్టీలు స్వాతంత్ర్యానంతర కాలంలోనే ఆవిర్భవించాయని, వీటిని నిరుత్సాహపడిన కొందరు కాంగ్రెసు నాయకులు స్థాపించారని ఆయన చెప్పారు.

శ్రీ జె. బి. కృపలాని కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎన్నిక కాలేక పోవుటవలన కాంగ్రెసు నుంచి వైదొలగి కిసాన్‌మజ్దూర్ ప్రజా పార్టీని స్థాపించారని ఆ తర్వాత ఈ పార్టీలో నుంచే పి. ఎస్. పి. ఎస్., ఎస్.పీలు ఆవిర్భవించాయని, అదే విధంగా శ్రీ రాజగోపాలాచారికనుక మొదటి రాష్ట్రపతి కాగలిగి వుంటే స్వతంత్ర పార్టీ అనేది పుట్టి వుండేది కాదని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

ఇక కమ్యూనిస్టుల విషయం ప్రస్తావించి వీరు మరింత ప్రమాదకారులని వీరు బలపడటానికి ఏ మాత్రం అవకాశమిచ్చినా వారికి ఏలాగూ ప్రజాస్వామ్యంలో నమ్మకం లేదు కాబట్టి దేశంలో అరాజకీ, అరాచకం తప్ప మరేమీ వుండదని ఆయన హెచ్చరించారు.

ఈ కమ్యూనిస్టు లనబడేవారిలో కూడా మూడు రకాల వారు వున్నారని మిత వాదులు, మార్క్సిస్టులు, మావో భక్తులైన ఉగ్రవాదులుకలరని, ఈ ఉగ్రవాదుల మూడవ పార్టీ, దేశమంతా "నక్సల్‌బరీ"ల సృష్టించడానికి సంకల్పించినదని అన్నారు.

ఇక జనసంఘంను తీసుకుంటే ఈ పార్టీ భారతదేశంలో హిందూ రాజ్యం స్థాపించాలని కోరుతున్నదని ఈ కోర్కె మన రాజ్యాంగానికి విరుద్ధమని, ఈ దేశం ప్రజలందరికీ చెందినదనీ, అన్ని జాతులు, మతాలవారికీ సమాన హక్కులు కలవని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల వైఫల్యంపై హర్షం

అనేకకాంగ్రెసేతర రాష్ట్రాల ప్రభుత్వాలు మటుమాయం కావడం మంచిదేనని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

నేడిక్కడ జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ నిజలింగప్ప యింకాయిలా వివరించారు.

"కాంగ్రెసేతర ఐక్య సంఘటన ప్రభుత్వాలలోని వివిధ పార్టీలు తమలో తాము నిరంతరం తగవులాడుకుంటున్నాయి. తమ తమ రాష్ట్రాలలోని ఎలాంటి అభివృద్ధి పనులు సాగలేనంత తీవ్రంగా ఈ పార్టీలు కలహించు కుంటున్నాయి. మంత్రులు పరస్పర సహకారంతో పని చేయడమనేదిలేదు. శాంతిభద్రతలు కొరవడినాయి. ఎవరో మంత్రి తాకిదులు పంపారన్న సాకులో శాంతిభద్రతలను కాపాడలేక పోలీసులు ప్రేక్షకులుగా వుంటున్న పరిస్థితి ఏర్పడింది. ఇది పిగ్గుపడేటట్టిన విషయం. ఒక ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడలేక పోతే అధికారంనుంచి వైదొలగడం మంచిది.

"కాంగ్రెసేతర ప్రభుత్వాలు పతనం కావడం, ఆ వెంటనే రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టబడటం జరుగుతున్నందున కాంగ్రెసు వాదులు మెలకువతో వ్యవహరించవలసిన అవసరం ఏర్పడింది.

"మత, భాషాదురభిమానాలకు సంబంధించిన నినాదాలతో ప్రజల ముందుకు వెళ్ళి వోట్లు కోరేపార్టీలు గర్హనీయమైనవి. ప్రజలు ఇలాంటి సంకుచిత ధోరణితో ఆలోచిస్తే దేశం ఏపరిస్థితులందో తెలుసుకోవాలని హెచ్చరిస్తున్నాను.

రాజకీయంగాను, ఇతర రంగాలలోను దేశంలో పెచ్చరిల్లిన విచ్ఛిన్నకర శక్తులపట్ల కాంగ్రెసు వాదులు అప్రమత్తంగా వుండాలి. ఈ శక్తులను ప్రతిఘటించాలి."

బెంగాల్ ఎన్నికలు వాయిదా పడవు

ఎన్నికలసంఘం వర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 7: పశ్చిమబెంగాల్‌లో వచ్చే నవంబర్‌లో జరపదలచిన మధ్యంతరం ఎన్నికలను వచ్చే ఏడాది ఫిబ్రవరికి వాయిదా వేయాలని కోరుతూ ప్రజేశ్ కాంగ్రెసు సంఘం నుంచి ఒక లేఖ ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది.

ఈ విన్నికలను వాయిదా వేయాలని స్వతంత్ర పార్టీనుంచి కూడా ఒక ఉత్తరం అందినట్లు తెలుస్తోంది.

ఎన్నికలను వాయిదా వేస్తారాని ప్రశ్నించగా, బెంగాల్‌లో కాంగ్రెస్‌సహా అన్ని పార్టీల ఏకగ్రీవ అంగీకారంతోనే మధ్యంతరం ఎన్నికలను నవంబర్‌లో జరపాలని నిర్ణయించడం జరిగిందని ఎన్నికల సంఘం వర్గాలవారు చెప్పారు. రెండు, మూడు పార్టీలు కోరికపై ఎలా ఎన్నికల వాయిదా వేయడం కష్టమన్నారు. ఇతర పార్టీల అంగీకారం లేకుండా వాయిదాకు నమ్మితిస్తే పక్షపాతంగా వ్యవహరిస్తున్నట్లు ఎన్నికల సంఘం పై ఆరోపణ రాగలదన్నారు.

ఉథాంట్ కృషి విఫలం

పారిస్ చర్చలలో హానోయ్ పట్టుదల

పారిస్, జూలై 7 పారిస్ శాంతిచర్చలలో గత రెండు మాసాలుగా ఏర్పడిన ప్రతిష్టంభనను నివారించడంలో ఉథాంట్ విఫలమైన తర్వాత, నేటి శాంతిసంప్రతింపులో హానోయ్ మరింతగా పంకుపట్టు పట్టింది.

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న పారిస్‌వచ్చి అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు ఆవెరెల్‌హారిమన్‌ను, హానోయ్ ప్రతినిధి వర్గనాయకుడు క్వాన్‌థువిని విడి విడిగా కలుసుకుని సంభాషణలు జరిపారు.

ఉథాంట్ ఎలాంటి ప్రతిపాదనలు తీసుకురాలేదని హానోయ్ ప్రతినిధి నిష్కర్షగా చెప్పారు.

ఉత్తర వియత్నాంపై బాంబింగుపూర్తిగా నిలిపి వేయాలన్న తమ వాదాన్ని ఆమోదించడానికి ముందు యుద్ధ చర్యలను తగ్గించాలని అమెరికా షరతు పెట్టినదని, అందువల్ల సంభాషణలు ఒక అంగుళం కూడా ముందుకు జరగడం లేదని హానోయ్ ప్రతినిధివర్గ సభ్యుడు ఎస్‌గుయేన్‌థాన్‌రీ చెప్పారు.

వియత్నామ్‌లో అమెరికా యుద్ధ నేరాలను నివారించడానికి రేపు ప్రత్యేక పత్రికా గోష్ఠి జరుపుతున్నామని ఆయన తెలిపారు.

మాజీ సంస్థానాధీశులు కోర్టు ఎక్కేసూచన

న్యూఢిల్లీ, జూలై 7: ప్రస్తుతం తమకు లభిస్తున్న భరణాలనుగాని, లేదా ప్రత్యేక సౌకర్యాలనుగాని రద్దు చేయడానికి ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్నా మాజీ సంస్థానాధీశులు సుప్రీంకోర్టుకు వెళ్ళగలరని తెలియవచ్చింది.

రాజభరణాలను రద్దు చేయాలని కేంద్ర మంత్రివర్గంలోని దేశీయ వ్యవహారాల సంఘం ఇటీవల నిర్ణయం తీసుకున్నదున్నట్టు ఢిల్లీలో వుంటున్న కొంత మంది మాజీ సంస్థానాధీశులు న్యాయశాస్త్ర వేత్తల అభిప్రాయం తెలుసుకుంటున్నారని కూడా తెలియవచ్చింది.

మాజీ సంస్థానాధీశులు సంప్రతించిన న్యాయశాస్త్రవేత్తలలో మాజీ విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావులు వున్నారు. ప్రభుత్వం గనుక చర్యలు తీసుకున్న పక్షంలో మాజీ సంస్థానాధీశుల వారందరికి కోర్టులో బలం వుంటుందనికూడా భావించబడుతోంది.

కాంగ్రెస్ సభలో పుష్పియ ఉద్ధం

లక్నో, జూలై 7: నేడిక్కడ జరిగిన యువజన కాంగ్రెసు సభలో దాదాపు పావు గంటసేపు ముష్టి యుద్ధం చెలరేగింది. దీని ఫలితంగా సభాధ్యక్షుడు సమావేశాన్ని ఆకస్మికంగా రద్దు చేయవలసివచ్చింది.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశం జరిపిన హాలులోనే యువజన సంఘం కూడా సమావేశమైంది. పి.సి.సి. సమావేశం భోజనవిరామ సమయంలో వాయిదా పడినందున యువజన సంఘ సమావేశంఏర్పాటు చేశారు.

పారీ టిక్కెట్లలో 33 శాతం యువకులైన కాంగ్రెసు వాదులకు కేటాయించాలన్న విషయం ఈ సమావేశంలో చర్చకు వచ్చింది.

అఖిలభారత యువజన కాంగ్రెసు శిబిరం ప్రధానాధికారి అయిన శ్రీ ప్రభాకరద్వివేది మాట్లాడుతూకాంగ్రెసు పారీని కాపాడేందుకు అవసరమైతే వృద్ధ కాంగ్రెసు వాదులను జైళ్లలో బంధించడం ఉత్తమమని వ్యాఖ్యానించగా సభలో గందరగోళం చెలరేగింది.

సభలోని కొందరు తేచి త్రివర్ణపతాకం తెలిపి ద్వివేది ముందున్న మైక్‌నురాగి వేశారు.

తాను మాట్లాడాలని శ్రీ ద్వివేది పట్టు పట్టగా, కన్వీనర్ శ్రీ రామునన్వాల్ శ్రీ ద్వివేదిని మందలించారు. సన్వాల్ మందలించినందుకు మరొక వర్గం త్రివర్ణపతాకం తెలిపింది. దీనితో మొదట వాగ్యుద్ధం జరిగి ఆ తర్వాత అది ముష్టియుద్ధంగా మారింది.

సీనియర్ కాంగ్రెసు వాదులు వచ్చి సర్దిచెప్పడానికి ప్రయత్నించగా ఫలించలేదు. ముష్టియుద్ధం పావు గంటసేపు కొనసాగింది.

తమిళనాడులో కాంగ్రెసు పతనానికి కారణం: డి. ఎం. కె. నాయకుల ప్రకటన

విజయవాడ, జూలై 7: 'మత కుల తత్వాన్ని రెచ్చగొట్టటం భాషా అల్ప సంఖ్యాకులను ద్వేషించి వారి శ్రేయస్సును నిర్లక్ష్యం చేయటంవల్లనే తమిళనాడులో కాంగ్రెసు పార్టీ సమూలంగా తుడిచిపెట్టుకుపోయిందని అది మళ్లీ మొలకెత్తి మరల అధికారంలోకి రావటం ఎంతమాత్రం సాధ్యంకాదని డి.ఎం.కె. నాయకులు ముగ్గురు ఇక్కడ స్పష్టంచేశారు.

విజయవాడపట్టణ డి.ఎం.కె. పార్టీ అధ్యక్షుడు ఈ రోజు సాయంత్రం ఇక్కడ కాళేశ్వరరావు మార్కెట్టువద్ద జరిగిన పెద్ద బహిరంగ సభలో మద్రాసు మేయర్ డా. పాలి బుల్లాబేగ్, మద్రాసు కార్పొరేషన్‌లో డి.ఎం.కె. పార్టీ నాయకులు శ్రీ నారాయణన్, కామరాజును, వోడించిన ప్రఖ్యాతిగాన్న హిందీ వ్యతిరేక విద్యార్థి ఉద్యమ నాయకుడు శ్రీ పి. శ్రీనివాస్ ప్రసంగించారు. శ్రీ త్రివుర సేని వెంకటేశ్వరరావు అధ్యక్షతవహించారు. పట్టణ పార్టీ కార్యదర్శి శ్రీ సి.ఎస్.ఎం. నాయుడు స్వాగతం పలికారు.

సభాధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు తమ ప్రసంగంలో ద్రవిడకజగం పుట్టుపూర్వోత్తరాలను శ్రీ పెరియార్ రామస్వామినాయకర్ నాయకత్వంలో పెరిగిన అన్నాదురై వదుస్సు మళ్లిన పెరియార్ ఒక యువతిని వివాహమాడుతున్నాడనే సాంఘిక సమస్యమీద నాయకునికి ఎదురు తిరిగి ఆ వివాహసముహూర్తమునే వేరేపార్టీ డి.ఎం.కె.ను స్థాపించాడు అని వివరించ వేశారు.

శ్రీ నారాయణన్ ప్రసంగిస్తూ డి.ఎం.కె. పరిపాలనలో తమిళనాడులో ఎక్కడో ఒక చోట దొంగతనం చేశాడనే కారణంగా ఒక హరిజన యువకుని వ్రేళ్లు కాల్చారని, అందుకు డి.ఎం.కె. ప్రభుత్వంలో శాంతిభద్రతలు లోపించాయని ప్రజలకు రక్షణ లేదని గోరింతలు కొండంతలు చేసి ప్రచారం సాగించిన శ్రీయుతులు కామరాజ, మొరార్జీదేశాయ్‌గారలు కాంగ్రెసు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలలో హరిజనులు హత్య చేయబడటంపట్ల పెదిమ కదల్చలేమి అని ప్రశ్నించారు. తమిళనాడులో ఆ నేరం చేసినవారిని అరెస్టుచేసి వారిపై చార్జిషీటు దాఖలు చేయటంకూడా జరిగిందని వివరం చేశారు.

డా. పాలిబుల్లాబేగ్ ప్రసంగిస్తూ మద్రాసులో మొట్టమొదటిసారిగా ముస్లింలీగ్‌కు చెందిన తాము మేయరు కాగలగడానికి డి.ఎం.కె. ముస్లింలీగుకు ఉన్న మైత్రియే అని స్పష్టం చేశారు. కాంగ్రెసు పరిపాలనలో అనేక పర్యాయాలు మతకల్లోలాలు చెలరేగాయని వాటి కంతటికి కాంగ్రెసు కారణం అన్నారు. ఇప్పుడు డి.ఎం.కె. ముస్లింలీగ్‌కు ఉన్న సన్నిహిత సంబంధాలవల్ల కాంగ్రెసువారు మతకల్లోలాలను రేకెత్తించ సాహసించలేకపోతున్నారు అని స్పష్టంచేశారు. తమిళనాడులో 70 లక్షలుగా ఉన్న ఆంధ్రులను ద్వేషించి కాంగ్రెసు వారి శ్రేయస్సు నిర్లక్ష్యం చేసిందని, అందువల్లనే గత సాధారణ ఎన్నికలలో తెనుగు జాతి అంతా తిరుగబడి కాంగ్రెసును వోడించాలు అని ప్రకటించారు.

తాము శ్రీ కామరాజును వోడించిన శ్రీ శ్రీనివాసన్‌కూడా తెలుగు బిడ్డలమే అని విశదం చేసి, కొన్ని సంవత్సరాలుగా తాము, తరతరాలుగా శ్రీ శ్రీనివాసన్ వంశం తమిళనాడులో ఉండటంవల్ల తెనుగులో ధారాళంగా మాట్లాడం అలవాటు లేకపోయింది అని వివరించారు.

శ్రీ శ్రీనివాస్ ప్రసంగిస్తూ శ్రీ కామరాజ గత సంవత్సరాల్లో సాగించిన కీలక చర్యలవల్లనే ఆయన తనదోటి అనామకుడైన విద్యార్థి చేతిలో వోడిపోవటం జరిగిందని అన్నారు. 1967లో జరిగిన ఈ చారిత్రాత్మక సంఘటనకు నాంది 1965లో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం అని వివరంచేశారు. అది ఒక ఉద్యమంకాదు. ఒక మహా విప్లవం అని వర్ణించారు. ఆ విప్లవంలో జరిగిన పోలీసుల కాల్పులకు గురి అయి, 500 మంది ప్రాణాలు కోల్పోయారు అన్నారు. కాని డి.ఎం.కె. ప్రభుత్వం ఏర్పడిన తర్వాతమహా దారుణంగా బస్సు కార్మికులకు విద్యార్థులకు సంఘర్షణలు జరిగాయి అని, అయితే ఒక్క తుపాకికూడా పేల్చబడలేదు అని స్పష్టం చేశారు. అందుకనే బహుశా శ్రీ జయప్రకాశ్ నారాయన్ ఇటీవల ఒక ప్రకటనలో బ్రతికున్నవారిలో నిజమైన గాంధి అనుయాయుడు ఒక్క అన్నాదొరై అని పేర్కొనటం జరిగింది అన్నారు.

అన్ని రంగాలలో కాంగ్రెసు ఆనిశ్చిత అయోమయ స్థితి సృష్టించిందని, దేశీయాంగ విధానంలో "పాశ్చాత్య దేశాలవైపా లేక కమ్యూనిస్టు రాజ్యాలవైపా" అనిప్రశ్నిస్తే "ఆటుకాదు, ఇటుకాదు. తటస్థం' అంటారు. అన్నారు. ఆర్థిక విధానంలో "ధనికవాదమా కమ్యూనిజమా' అని ప్రశ్నిస్తే రెండూ కావు ప్రజాస్వామ్య సామ్యవాదము అంటారన్నారు. అలాగే కాంగ్రెస్ పురుషుడా, స్త్రీయా అని అడిగితే రెండూ కాదంటారేమో! చమత్కరించారు.

మద్రాసు శాసనసభను పరిశీలిస్తే సుప్రాతిక భాగం ఆక్రమించిన డి.ఎం.కె. సభ్యుల భాగం ఒక స్కూలు తరగతి లాగా ఉంటోందని అలాగే ఒక మూలలో కూర్చొన్న కాంగ్రెస్ సభ్యులకు పిక్షిస్తే చేతులు కాళ్లు పోయి చికిత్సపొందుతున్న ఒక అసువత్రి వార్డుగా గోచరిస్తోంది అన్నారు.

తమిళనాడులో జరిగిన సంఘటన కేవలం కాంగ్రెసుకు డి.ఎం.కె.కు జరిగిన పోరాటం మాత్రమే కాదని గతించిపోతున్న భావితరానికి నవనవోన్మేషంతో నవ్యభావతరంగిణితో నూతన చైతన్యంతో రూపొందుతున్న నూతన తరానికి జరిగిన మహా విప్లవం అన్నారు. అట్టి మహత్తర విప్లవం అక్కడ జరిగితే దాని ప్రభావం ఇరుగుపొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర, పైసూరు రాష్ట్రాలలో లేకపోవటం శోచనీయం అన్నారు. అందువల్లనే ఈ రెండు రాష్ట్రాలలోను, కేరళలోని అనగా దక్షిణభారతమంతా డి.ఎం.కె. విస్తరించవలసిన అవసరం ఏర్పడిందన్నారు. డి.ఎం.కె. దేశంనుండి విడిపోవాలనే భావాన్ని ఏనాడో విడనాడింది అని స్పష్టం చేశారు.

ఆంధ్రలో రెడ్డి, కమ్మ తత్వాలమీదనే రాజకీయాలు నడుస్తున్నాయనీ, అలాగే మైసూరు లింగాయత్, లింగాయత్ కానివారి మధ్య పోరాటంఅని చిత్రించారు. ఈ రెండు రాష్ట్రాలలోని కామరాజవంటి నాయకులుకూడా ఎప్పుడో ఒకప్పుడు అంతమొందుతారని విజయైన ప్రజా రాజ్యం ఏర్పడుతుందని ఆ శుభదినం కోసరం ఎదురు చూస్తున్నామన్నారు. ఉత్తరాదికి, దక్షిణాదికి సంస్కృతిలో భాషలో చాలా తేడాలున్నాయని, ఉత్తరాదివారి ఆధిపత్యాన్ని ఎంతమాత్రం సహించము అని స్పష్టంచేశారు.

(8 వ కాలం తరువాయి)

కేంద్రీకరించే బదులు, వాటిని రాష్ట్ర మంతటా విస్తరింపజేయాలనీ, ప్రతి జిల్లాకు కొన్ని పరిశ్రమలు ఏర్పాటు కావాలనీ కూడా డాక్టర్ గాడ్గిల్ తెల్పారు.

ముడి పదార్థాల సరఫరాలను గూర్చి జరిగిన చర్చలో శ్రీ ఫక్రుద్దీన్ పోక్యం కల్పించుకుంటూ, అవి దుర్వినియోగం అవుతున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చినవన్నారు. కొన్ని రాష్ట్రాలలో ఈ దుర్వినియోగం చెప్పుకోదగినా, కేంద్ర ప్రభుత్వానికి ఆ విషయం తెలియజేయనందుకు ఆయన విచారం వెల్లడించారు.

ఈ వ్యవహారాన్ని పరిశీలించి, పరిస్థితిని సరిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాము ఆశిస్తున్నామనీ, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇందుకు తగిన అధికారం ఉన్నదనీ కూడా శ్రీ అహమ్మద్ చెప్పారు.

భారీ పరిశ్రమలతో పాటుగా, కొన్ని పరిశ్రమలను లఘు పరిశ్రమల రంగానికి కేటాయించి వాటిని ప్రోత్సహించడం అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

లఘు పరిశ్రమల అభివృద్ధి రేటు తగ్గి పోతున్నందుకు భారీ, గ్రామీణ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ యు. ఎస్. దేబర్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

లఘు పరిశ్రమలకు ముడి పదార్థాలు

ఇకముందురాష్ట్రప్రభుత్వాలద్వారాసప్లయి: కేంద్రమంత్రి ఫక్రుదీన్‌ఆలీ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 7—నమ్మదగాలేని కొన్ని ముడి పదార్థాలను ఇక మీదట రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ద్వారా పంపిణీ చేయుంచడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల అభివృద్ధి, కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

చిన్న పరిశ్రమల సమన్వయ సంఘం ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ సూచన చేశారు. తూర్పు ప్రాంతంలోని రాష్ట్రాలలో పరపతి సదుపాయాల వృద్ధి పరచడానికి సహకార సంఘాలు ఏర్పాటు చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనీ, ఆ ప్రాంతాలకు ఇతోధికంగా లఘు పరిశ్రమలు కేటాయించడానికి ఇది ఎంతైనా అవసరమనీ మంత్రి తెలియజేశారు.

లఘు, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు అధికంగా కేటాయింపులు చేయాలని శ్రీ ఫక్రుద్దీన్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రణాళిక పెట్టుబడిలో సుమారు మూడు శాతం మాత్రమే కేటాయిస్తున్నాయనీ, ఈ రంగంలో సాలుసరి 14 నుంచి 15 శాతంవరకు అభివృద్ధి సాధించాలనీ, ఇందునిమిత్తం ఇతోధికంగా కేటాయింపులు జరగాలనీ కూడా తెల్పారు.

లఘు పరిశ్రమల రంగంలో ఉపాధి సదుపాయాల పట్ల సమావేశం వ్యక్తంచేసిన ఆందోళనను ప్రధాన మంత్రికి, ఉపప్రధాన మంత్రికి తెలియజేయగలమని శ్రీ ఫక్రుద్దీన్ పోలీ ఇచ్చారు.

లఘు పరిశ్రమల రంగం సాలుసరి 14 లేక 15 శాతం అభివృద్ధి సాధించాలనీ, గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి రేటు పెరుగకపోగా తగ్గుతున్నదని ఆయన అన్నారు.

లఘు పరిశ్రమలలో సంపూర్ణంగా ఉపాధి సదుపాయాలు కల్పించేందుకు,, వాటినుంచి మంచి ప్రతిఫలం సంపాదించగలిగేందుకు రాష్ట్రాలు లఘు పరిశ్రమల రంగానికి హెచ్చు కేటాయింపులు చేయాలని కూడా శ్రీ ఫక్రుద్దీన్ సూచించారు.

నమ్మదగాలేని ముడి పదార్థాలను రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పంపిణీ చేయుంచాలని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్ సింగ్ గిల్ నిన్నటి సమావేశంలో సూచించారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ ప్రసంగిస్తూ, రాష్ట్రాలు తమ అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ప్రణాళికలో సమన్వయ పరచుకోవాలని కోరారు. లఘు పరిశ్రమల అభివృద్ధి విషయంలో చొరవ తీసుకుని కృషిచేయవలసింది ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాలేనని చెప్పారు.

నిన్నటి సమావేశంలో కొందరు సభ్యులు చేసిన విమర్శకు సమాధానం చెబుతూ, లఘు పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొనదగు చర్యలకు సంబంధించి ప్రణాళికా సంఘం త్వరలో కొన్ని మార్గదర్శక సూత్రాలను సూచించవచ్చునని ఆయన చెప్పారు.

లక్షలాది జనానికి ఉపాధి కల్పించగల ఈ రంగాన్ని అభివృద్ధి పరచేందుకు కట్టుదిట్టమైన కృషి జరుగలేదనీ, భారీ పరిశ్రమల రంగానికి ప్రభుత్వం ప్రాముఖ్యం ఇస్తూ వచ్చిందనీ, ఇందుకు రాష్ట్రాలు కూడా కొంతవరకు బాధ్యత వహించవలసి ఉన్నదనీ డాక్టర్ గాడ్గిల్ అన్నారు.

కమ్యూనికేషన్ సదుపాయాలు, తదితర వాంగులు లేనిదే లఘు పరిశ్రమలు అభివృద్ధి చెందవని ఆయన చెప్పారు. జాతీయ స్థాయిలో సరియైన విధానం లేక పోవడం, వివిధ మంత్రిత్వశాఖల మధ్య సమన్వయం కొరవడటం ఈ రంగంలో అభివృద్ధి మందకొడిగా ఉండటానికి మరి కొన్ని కారణాలని పేర్కొన్నారు.

వివిధ సంస్థలు విభిన్న మార్గాలలో పని చేసేబదులు, లఘు పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వం ఒక సమన్విత సంస్థకు అప్పగించడంమేలని ఆయన అభిప్రాయపడ్డారు.

చిన్న పరిశ్రమలను ఏవో కొన్నిచోట్ల

(మిగతా 5 వ కాలంలో)

Spot Teas
"స్పాట్ టీస్"
సుప్రీమ్ బ్లెండ్‌నే త్రాగండి.
(రెడ్ లోస్, స్పాట్ టీస్, రేయాన్స్ టీ)
వ్యాపార వివరములకు వ్రాయగోరదమైనది.
మేరియా టీ స్టోర్సు,
పోస్టు బాక్సు నెం. 1982, మద్రాసు-1.
Paramount

పత్రిచార్ విద్యాలయ
(స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సు)
డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఢిల్లీ.
ముఖ్య ప్రకటన
రెండు యేండ్ల హైయ్యర్ సెకండరీ కోర్సు (కరస్పాండెన్స్ ద్వారా) లకు ప్రవేశములకై దరఖాస్తులు దాఖలుచేయవలసిన ఆఖరుగడువు తేదీని ప్రజాభిప్రాయము ననుసరించి, 20 జూలై 1968 తేదీవరకు పొడిగించుటకై తీర్మానింపబడినది. ఈ కోర్సుద్వారా, మెట్రిక్/హైస్కూలు/క్లాస్ పరీక్ష అయిన అభ్యర్థులు, రెండుయేండ్లలో సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీవారి హైయ్యర్ సెకండరీ పరీక్షయందు ఉత్తీర్ణులు అగుటకు అవకాశము కల్గించును. ఇది ఆల్‌ఇండియా పథకము. కావున దేశములోని అన్ని రాష్ట్రములందలవారు యిందులో ప్రవేశించుచున్నారు. బోధనాభాష హిందీ లేక ఇంగ్లీషునందు వ్రాయవచ్చును. బోధనాభాష హిందీగా వుండును. అయితే పరీక్షలో హిందీ లేక ఇంగ్లీషునందు వ్రాయవచ్చును. ఇంగ్లీషు విధిగా చదువవలెను. దానికితోడు దేశభాషలలోని హిందీ, బెంగాలీ, పంజాబీ మరియు తమిళభాషలలో యేదైనా ఒక భాషను యెన్నుకోవలెను. ఇది గాక యీ క్రింది గ్రూప్ I లేక గ్రూప్ II నుండి మూడు సబ్జక్టులు ఒకటిగా యెన్నుకొనవలెను.

గ్రూప్—I	గ్రూప్—II
1. సంస్కృతము	1. ఎకనమిక్స్
2. ఎకనమిక్స్	2. కామర్స్
3. సివిక్స్	3. బుక్‌కీపింగ్ & అకౌంటెన్సీ
4. జనరల్ హిస్టరీ	
5. లేఖలు	
6. జాగ్రఫీ	

సాలుకు ఫీజు రు. 50 దానికి రెండు సమాన వాయిదాలలో చెల్లించవలెను. విద్యార్థులకు ముఖ్యంగా అభ్యర్థులకు ఉత్తరప్రదేశము ఈ స్కీమ్ ప్రాస్పెక్టస్‌కు మరియు ప్రవేశమునకు వ్రాయండి.
ప్రిన్సిపాల్,
పత్రిచార్ విద్యాలయ
డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్,
శకాభవన్, 23/5, శక్తినగర్, న్యూఢిల్లీ 7.
davp-681/

ఎన్నికల సమయాలలో మంత్రులచే గ్రాంటు మంజూరు నిషేధించాలని ఎన్నికల సంఘం సూచన

న్యూఢిల్లీ, జూలై 7:

ఎన్నికల సమయంలో మంత్రులు తమ విచక్షణతో కూడిన గ్రాంటులు మంజూరు చేయకుండా వుండేందుకు వీలుగా కొన్ని సంప్రదాయాలను నెలకొల్పాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నికలసంఘం సూచించింది.

ఎన్నికల సంఘం పై విధంగా సూచిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు వ్రాసింది.

ఎన్నికలు స్వేచ్ఛగాను, సక్రమంగాను జరుగ వలసిన దృష్ట్యా, ఎన్నికల సందర్భంగా మంత్రుల విచక్షణ గ్రాంటులు మంజూరు కాకుండాను, లేదా అలాంటి వాగ్దానాలు చేయబడకుండాను నిబంధనలలో అవసరమైన మార్పులు చేయడం గురించి పరిశీలించవలసిందిగా ఎన్నికల సంఘం తన లేఖలో కోరింది.

సార్వత్రిక ఎన్నికలుగాని లేక మధ్యంతర ఎన్నికలు గాని లేదా ఉపఎన్నిక జరిగే సందర్భంలోగాని ఇలాంటి గ్రాంటులు మంజూరు చేయడానికి ప్రభుత్వం అనుమతించరాదని ఎన్నికల సంఘం అభిప్రాయ పడింది.

మంత్రుల విచక్షణకు సంబంధించిన గ్రాంటులు మంజూరైనప్పటికి అవి రాష్ట్రంలో క్రమ బద్ధంగా పంపిణీ అయ్యేటట్లు చూడాలని, ప్రత్యేక జిల్లాకుగాని, లేదా నియోజక వర్గానికి గాని వినియోగించబడకుండాచూడాలని ఎన్నికలసంఘం సూచించింది.

ఈ విషయమై సుప్రీంకోర్టు ఈ యేడాదిలో ఇచ్చిన ఒక తీర్పును ఉదహరించింది. మంత్రుల విచక్షణకు సంబంధించిన గ్రాంటులు ప్రజాహిత కార్యాల కోసం ఉద్దేశించినవై నప్పటికీ ఈ గ్రాంటుల పద్ధతి అనుచిత కార్యాలకు ఉపకరించగలదని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

సుప్రీంకోర్టు తీర్పులో తెలిపిన అంశాలను కూడా ఎన్నికల సంఘం తన లేఖలో పొందు పరచింది.

—:o:—

పి. సి సేన్‌కు గాయం

ఖరగ్‌పూర్ (ప. బెంగాల్), జూలై 7: మిడ్నాపూర్‌చిల్లా కాంగ్రెసు రాజకీయ మహాసభ సందర్భంగా నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ మీదుగ రాయి తగిలి, రక్తం వచ్చింది. శ్రీ సేన్ అప్పుడు వేదికపై ఉన్నారు. ఆ సమయంలో శ్రీ అతుల్యఘోష్ ప్రసంగిస్తున్నారు.

అంతకుముందు మాజీ కాంగ్రెసు మంత్రి శ్రీ శంకర్‌రాయ్‌మాట్లాడుతూ మావ

నంటల పంచాంగం

శ్రీ శోభకృత్ సం. ఆషాఢ శు: చతుర్దశి: 1968 సం. జూలై 9 మంగళవారం మంగళ: చతుర్థి: సా. 12.5, మూల: సా. 2.44, వర్జ్యం: సా. 1.19 మొదలు 2.44 వరకు. రా. 11.21 మొదలు 12.47 వరకు.

1968 సం. జూలై 10 బుధవారం బుధ: పూర్ణిమ: సా. 8.48. పూ. షా: సా. 12.18, వర్జ్యం: సా. 7.35 మొదలు 9.3 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరుగేయవి యొనరించిన
నరవర యప్రియము తన వనంబునకగి దా
రొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవిధముల కెల్లన్.
మహాభారతము.

శ్రీ శోభకృత్ నామ సం. ఆషాఢ శు. చతుర్దశి: మంగళవారం

ఎరువుల కర్మాగారం

—:o:—

ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల కర్మాగారం నెలకొల్పడం ఎంతో కాలంనుంచి నడుస్తున్నది. ప్రభుత్వ రంగంలోనో, లేక సహకార రంగంలోనో పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతూ వచ్చింది. కాని ఆ విషయాన్ని కేంద్రం ఎటూ తేల్చకుండా నానుస్తూ వచ్చింది. సహకార రంగంలో అంటే, అమెరికా సహకార రోధ్యమవ్యవస్థల సహకారంతో ఆ కర్మాగారాన్ని నిర్మించవలసి ఉంటుంది గనుక, స్థల నిర్ణయాది కాలలోకొంతవరకు వారిఇష్టము, ఇంకా అనేక ఇతర విషయాలు దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది గనుక, ఆ సహకార రంగం కర్మాగారం ఇక్కడ రాష్ట్రంలో నిర్మాణం అవుతున్నందుకు ఎప్పుడూ విచారించవలసిన పనిలేదు. ఎందుచేతనంటే ఆ సహకార రంగంలో మరికొన్ని అటువంటి కర్మాగారాలు ఏర్పడవచ్చు గనుక, ఈ మొదటి కర్మాగారం తర్వాత కట్టేది అయినా మనకు వస్తుందన్న ఆశతో ఉండవచ్చు.

ప్రభుత్వ రంగంలో కర్మాగారం అంటే, అటువంటి కర్మాగారం ఏర్పాటుకు అనేక అంశాలను మూడవలసి ఉన్నా, నిర్ణయం కేంద్రం చేతుల్లో ఉంటుంది గనుక, దానిని ఆంధ్రప్రదేశ్‌లో పెట్టవచ్చునని వారు నిర్ణయిస్తే అది కుదిరి వస్తుంది. మరి ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల కర్మాగారం అవసరత ఎంతైనా ఉంది. అది ప్రైవేటు రంగంలో ఏర్పడే ఎత్తు కనిపించదు. కాబట్టి ప్రభుత్వ రంగంలో ఆ కర్మాగారాన్ని నెలకొల్పే విషయము ఇప్పుడు ఆలోచించవలసిఉంది.

ఈ ఆలోచన చెయ్యాలి అని చెప్పడానికి కావలసినన్ని కారణాలు ఉన్నాయి. వానిలోకొన్ని ముఖ్యమైన కారణాలు ప్రభుత్వానికి సంబంధించినవే. కొత్తగూడెం దగ్గర సింగరేణి బొగ్గు గనులు ఉన్నాయి. ఆ బొగ్గు మిగిలిపోతున్నదన్న మాట విన వస్తున్నది. ఇప్పుడు ఆ బొగ్గుగాని, ఇంకా ఉత్పత్తి కాగల బొగ్గుగాని సద్వినియోగం కావాలి అంటే, బొగ్గును ఇంధనంక్రింద వాడకంచెయ్యగల కర్మాగారాన్ని అచ్చట నిర్మిస్తే కలసివస్తుందని రాష్ట్ర ప్రభుత్వము భావిస్తున్నది. ఈ వ్యవహారంలో కేంద్రానికి గూడా సంబంధం చెప్పవలసి గనుక, ఇది వారుగూడా విచారించుకోవలసిన విషయం అవుతున్నది.

రాష్ట్రంలో ఎరువుల అవసరము, దేశంలో రసాయనికి ఎరువుల విషయంలో స్వయం సమృద్ధిని త్వరితగతిని సాధించవలసిన ఆవశ్యకత, సింగరేణి బొగ్గుకు గతి చూపించవలసి ఉన్నటువంటి అవసరము మొదలైన కారణాలే గాక, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయిక రాష్ట్రం అయి ఉండటంగనూడా ఈ కర్మాగారం నిర్మాణం ఆవశ్యకత అధికమై కనిపిస్తున్నది. ఇప్పుడు నాలుగో ప్రణాళికలో వ్యవసాయ ప్రాధాన్యతపై పరిశ్రమలను నిక్కిస్తున్నారు. ఎరువుల కర్మాగారంవ్యవసాయిరసంబంధమయినబువలటి పరిశ్రమ. పైగా పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రదేశ్ యొక్క జెనుకబడినతనం దృష్ట్యా చూచినాగూడా ప్రభుత్వ రంగంలో ఎరువుల కర్మాగారాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించడంలో ఉన్న ప్రాచీత్యం గోచరం అవుతుంది.

ఇందుకు తగినట్లుగానే ఇటీవల ఢిల్లీ వెళ్లి ఉన్నసందర్భంలో అద్భుత ప్రధాని మంత్రితో, రసాయనముల మంత్రితో మాటలాడి ముఖ్య మంత్రి చెప్పినమేరకు అఖిలాంధ్ర జనమందరిలోను కారణంగా ఉంది. ప్రభుత్వ రంగంలో ఎరువుల కర్మాగారాన్ని ఒకదాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నాల్గవ ప్రణాళిక కాలంలో నెలకొల్పడం విషయంలో ప్రధాన మంత్రి, రసాయనముల మంత్రి గూడా ఉత్సుకులేనట్లు చూపించినట్లు ముఖ్యమంత్రి సెలవిచ్చారు. అయితే ఇంతవరకు కేంద్ర రంగం పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించడం విషయంపై ఉన్న అనుభవం దృష్ట్యా కొందరికి ఇది ఏమో అనిపించవచ్చు. ఇంతవరకు అనుకున్నట్లు గిన మూడు ప్రణాళికలలో కేంద్ర రంగం పెట్టుబడులలో ఆంధ్రప్రదేశ్‌కు లభించిన మొత్తం పట్టి నామ మాత్రంగా ఉంటూ వచ్చింది. ఏ రామచంద్రపురం కర్మాగారంవంటి పరిశ్రమయో తప్ప కేంద్ర రంగం తాలూకుగా పెద్ద పరిశ్రమఏదీ ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పబడలేదు. ఇప్పుడు నాల్గవ ప్రణాళికలో ఈ లోటుమైన అస్తవ్యస్తాలను తొలగించగలమని, రాష్ట్రాల మధ్య ఆర్థిక అసమానత్వాలను తొలగించడానికి కృషి చెయ్యగలమని ప్రణాళికా సంఘం వారు, కేంద్ర ప్రభుత్వంవారు గూడా అంటున్నారు. జరిగిన మూడు ప్రణాళికలలో కేంద్ర రంగం పెట్టుబడులు విషయోగింపబడిన ఎద్దడి మూలంగా ఈ అసమానత్వాలు అధికం అయినాయి. ఈ విపరీత స్థితిని తొలగజెట్టాలి అంటే, ఆ పెట్టుబడులను వాడే పద్ధతిలో మార్పు రావాలి. అసంగతి దేశంలో వెనుకబడివున్న రాష్ట్రాల అభివృద్ధి విషయంలో శ్రద్ధ చూపించడం అవసరం. ఇట్లా చూచినా పారిశ్రామికంగా ఎంతో వెనుకబడిన్న ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఎరువుల కర్మాగారంతో పాటు మరికొన్ని కర్మాగారాలు నెలకొల్పవలసిన ఆవశ్యకతగూడా కనిపిస్తున్నది.

కార్విల్ విమానం టైర్ల బద్దలు

బొంబాయి, జూలై 7: ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన కారవెల్లి విమానం వెనుక భాగం టైర్లు నాలుగు [illegible] పోయినవి. విమానం 84 [illegible] ఢిల్లీ [illegible] నిన్న [illegible].

పరిశ్రమలకు పెట్టుబడి

విదేశీ సహాయంపై ప్రభుత్వ విధానం త్వరలో ప్రకటన

న్యూఢిల్లీ, జులై 7: విదేశాలతో పెట్టుబడి సహాయ సహకారాలు పొంది చేసే వ్యాపారం విషయంలో చాలా రోజులుగా విడుదల అవుతుంది అనుకుంటూ ఉన్న ప్రభుత్వ విధానంమీద ప్రకటన ఈ వారం పది రోజులలోగా వెలువడగలదని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది.

విదేశీ పెట్టుబడిదారులకు అనుమానాలు సందిగ్ధావస్థలు రాని రీతి వీటిని రూపొందించటం జరుగుతున్నందువల్లనే ఈ విధానం ప్రకటించటంలో వింతబిగ జరిగింది.

ఈ ప్రకటనలో మూడు భాగాలుంటాయి. ఒక భాగంలో కేవలము దేశీయమైన పరిశ్రమల రంగం, రెండవ దానిలో చిన్న చిన్న భాగాలలో విదేశీ పెట్టుబడిని అనుమతించే పరిశ్రమల రంగం, మూడవదానిలో పాంకేతికమైన అవసరాలను బట్టి పెద్ద మొత్తంలో విదేశీ పెట్టుబడిని అనుమతించేవి ఉంటాయి.

విదేశీ మారకద్రవ్యం కొరకు దృష్ట్యా విదేశ సహాయంలో జరిగే పరిశ్రమలను అరి ముఖ్యమైన వస్తువులకు ప్రధానమైన పరిశ్రమలకు పరిమితం చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

ప్రస్తుతం దేశంలో 2500 ఈ విదేశీ సహకార ఒప్పంద పరిశ్రమలున్నాయి. వీటికి ఒకటిపై 10 సం.ల కాలం అనుమతి ఇస్తారు. వీటిని మరి రెండు మూడు సంవత్సరాలకు మించి పొడిగించరాదని ప్రభుత్వం భావిస్తున్నది.

శ్రీ ఎన్. ఎస్. స్వామినాథన్

దక్షిణ మధ్య రైల్వే కొత్త జనరల్

[illegible]

హైదరాబాద్, జూలై 8: దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజరుగా శ్రీ ఎన్. ఎస్. స్వామినాథన్ 6వ రోజు పదవీస్వీకారం చేశారు. రైల్వేలలో వారికి 31సం. ల అనుభవం ఉంది. స్వామినాథన్ డిసెంబరు 12, 1913 లో జన్మించారు. పూర్వపు బెంగాల్ నాగపూర్ రైల్వేలో ఆగస్టు 1937సం. లో అసిస్టెంటు ట్రాఫిక్ ఆఫీసరుగా చేరారు. వారికి జూలై 1, 1942 సం. నుండి భారతదేశ సైనిక దళం (భారత దేశరక్షణకు సంబంధించిన) రైల్వే అత్యవసర కమిషను, నంజారు చేయబడింది. మే 1943 సం. లో వారు బిల్లా ట్రాఫిక్ సూపరింటెండెంట్‌గా ప్రమోషను పొందారు.

శ్రీస్వామినాథన్‌కు ఆగస్టు 1952 సం.లో జాతీయరు పరిపాలనా శ్రేణికి ప్రమోషను లభించింది. తూర్పు, ఆగ్నేయ రైల్వేలపై వారు పని చేశారు. మొదటి ప్రణాళికాకాలం యొక్క పిక్కిలి కష్టతర సమయంలో వీరు రైల్వేలలోని స్టాండింగ్ పరిక్షు ప్రెజెక్టుల విభాగానికి, అధ్యక్షత వహించారు. ఆ సమయంలో రైల్వేలు, ప్రొత్సవుక్కు కర్మాగారాలను అనేక బొగ్గు పరియు ఖనిజ గనులను స్థాపించుటకై అవసరమగు ఎప్పుడూ పూహించని, ట్రాఫిక్ అవసరాలను తీర్చాల్సిన అవశ్యకత ఏర్పడింది. తర్వాత వీరు చీఫ్ పూర్‌లో ప్రాంతీయ సూపరింటెండెంటుగా పనిచేశారు. అనేక విషయాలు బాధ్యత వహించారు. వారిలో భిలాయిలోని పుక్కు కర్మాగార నిర్మాణం, అభివృద్ధి నిమిత్తం, మధ్య భారత దేశంలోని బొగ్గుగనులు మరియు యితర పరిశ్రమలకు అవసరమగు రైల్వే వాహన సౌకర్యాలు లగిసరిలిగా సర్దుబాటు ముఖ్యమైనది.

